తమిళనాడు • మంగళవారం 20 నవంబరు 2018

ఆంధ్రజ్యోతి

# వృద్ధురాలికి అరుదైన శస్త్రచికిత్స

## ఎస్ఆర్ఎంసీ వైద్యుల ప్రతిభ

ప్యారీస్, నవంబరు 19 : స్థానిక పోరూర్‌లోని శ్రీ రామచంద్ర మెడికల్ సెంటర్ (ఎస్ఆర్ఎంసీ)లో 76 ఏళ్ల మహిళకు గుండె, తొడ రక్తనాళాలలో ఏర్పడిన అడ్డంకులను శస్త్రచికిత్స లేకుండా సరికొత్త వైద్య విధానంలో సరిచేశారు. ఈ ఆస్పత్రిలో కార్డియాలజిస్టుల బృందం దక్షిణ భారతంలోనే తొలిసారిగా బాధితురాలి తొడ, గుండెకు వెళ్లే వన్న రక్తనాళాలలో ఏర్పడిన అడ్డంకిని 'కీ హోల్ సర్జరీ ద్వారా సరిచేసి అరుదైన రికార్డు నెలకొల్పారు.